# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 9 ఆగస్టు 2024 | పేజీలు 8




# ప్రైవేట్ ఆస్పత్రిలో.. ఆకస్మిక తనిఖీలు..

**ఆస్పత్రులు ఉన్నత ప్రమాణాలు పాటించి మెరుగైన సేవలు అందించాలి: డా.రవీంద్ర నాయక్..**





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,ఆగష్టు 8:**ప్రభుత్వ, ప్రైవేట్ హెల్త్‌కేర్ సెంటర్‌లలో సౌకర్యాలు నాణ్యతతో కూడిన ఉన్నత ప్రమాణాలను పాటించేలా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.రవీంద్ర నాయక్ పేర్కొన్నారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సుచిత్ర, కొంపల్లి పైప్‌లైన్ రోడ్డులో ఉన్న మీడియోన్ ప్రైవేట్ ఆసుపత్రిని ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రైవేట్ హెల్త్‌కేర్ సంస్థలపై ఈ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామితో కలసి రోగనిర్ధారణ సేవలు, ఔట్ పేషెంట్, ఎమర్జెన్సీ వార్డులు, లేబొరేటరీ ప్రమాణాలు, రోగి హక్కుల ఫిర్యాదు ఫారమ్‌లు, అందించిన ఆరోగ్య సేవల జాబితా, లైసెన్స్, అక్రిడిటేషన్ ఫైర్ సర్టిఫికేషన్‌తో సహా భద్రత, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, నాణ్యత, రోగి భద్రత కోసం ఆసుపత్రి నమోదు అంశాలను తనికీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి యాజమాన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించడంపై డాక్టర్ రవీందర్ నాయక్ పలు సూచనలు అందించారు. ప్రభుత్వ, ప్రైవేట్ హెల్త్‌కేర్ సౌకర్యాలు నాణ్యతతో కూడిన ఉన్నత ప్రమాణాలను నిర్వహించేలా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఆయన అన్నారు. మధ్యతరగతి మరియు దిగువ-ఆదాయ కుటుంబాలకు చెందిన రోగులను ఆదుకోవాలని, వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆయన ఆదేశించారు.

# రేషన్, హెల్త్‌కార్డుల జారీపై మంత్రివర్గ ఉపసంఘం

**చైర్మన్‌గా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని చైర్మన్‌గా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సభ్యులుగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త రేషన్, హెల్త్ కార్డులను వేర్వేరుగా ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. వీటికి ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలన్న విషయంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేసి విధివిధానాల్ని సిఫార్సు చేస్తుంది.

## బస్సు ఆపలేదని..

# డ్రైవర్‌పైకి పాము విసిరిన మహిళ

-2లో



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ సీటీ.. అది విద్యానగర్ బస్టాప్..బస్టాప్ కొద్దీ దూరంలో బస్సు ఎక్కేందుకు ప్రయత్నించిన మహిళ చేసిన వింత చేష్టలకు డ్రైవర్, కండక్టర్ తో సహా ప్రయా ణికులు భయభ్రాంతులకు గురిచేసింది. బస్సు ఆపనందుకు ఏకంగా బీర్ బాటిల్ తో దాడి చేసింది. అంతటితో ఆగకుండా బస్సు డ్రైవర్ పైకి పామును విసిరిన ఘట న నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ లో గురువారం ఆగస్టు 08, 2024న సాయంత్రం జరిగింది. మద్యం మత్తులో ఉన్న మహిళ చేసిన ఈ వింత చేష్టలకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. దిల్ సుఖ్ నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విద్యానగర్ మీదుగా వెళ్తుండంగా బస్టాప్ సమీపంలో సంచితో ఓ మహిళ బస్సు ఎక్కాలని ప్రయత్నించింది.. అయితే డ్రైవర్ బస్సు ఆపకుండు ముందుకు పోనిచ్చాడు. దీంతో ఆగ్రహించిన మహిళ .. బస్సు వెనకనుంచి బీర్ బాటిల్ విసిరింది.

## వైద్య సేవల్లో సమస్యలు

# రాకుండా బదిలీలు



**హైదరాబాద్ పెన్ పవర్:** గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి సమస్యలు రాకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు ఆసుపత్రుల్లో తగిన సంఖ్యలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో 40శాతం మందిని బదిలీ చేశామన్నారు. జీవో నంబర్ 80 ప్రకారం సూపర్ స్పెషాలిటీ సేవల్లో అత్యవసర పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని బదిలీల్లో స్పెషాలిటీ డాక్టర్లకు మినహాయింపు ఇచ్చామని తెలిపారు. అవసరమైన వైద్యులు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను 2024 మార్చిలో కాంట్రాక్టు పద్ధతిన నియమించామన్నారు. మరికొందరిని నియమించుకునేందుకు మళ్లీ షెడ్యూలు విడుదల చేశామని.. శుక్రవారం ఇంటర్వ్యూలు జరగనున్నాయని వివరించారు. గత ఏడాది ఇదే సమయానికంటే గాంధీ, ఉస్మానియాలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ప్రస్తుతం ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు.

# కీసర పిహెచ్‌సిని సందర్శించిన.. తమిళనాడు ఆరోగ్య అధికారుల బృందం..

- పలు ఆరోగ్య అంశాలను పరిశీలించిన బృందం..
- పారిశుధ్యం, పరిశుభ్రత, రోగులకు ఆహార ఏర్పాట్లు నాణ్యమైన సేవలపై సూచనలు..







**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,ఆగష్టు 8:** తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్య అధికారుల బృందం, అదనపు ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో కీసరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రాథమిక సంరక్షణ యొక్క అవలోకనం, నాణ్యత ప్రమాణాల నిర్వహణ, డిజిటల్ హెల్త్ అప్లికేషన్స్, ఇహెచ్‌ఎమ్ఐఎస్, లోపలి రోగులకు ఆహార ఏర్పాట్లు, రోగి అనుభవం, సంతృప్తి, రోగి సంరక్షణ, పారిశుధ్యం మరియు పరిశుభ్రత విధానాలతో సహా పలు నాణ్యమైన సేవల నిర్వహణ, విలువైన సూచనలను అందించింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కా జిగిరి జిల్లాకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి, డా.సరస్వతి, జిల్లా కార్యక్రమ అధికా రి (ఎన్. సి. డి.), డా. మల్లీశ్వరి, జిల్లా నాణ్యత మేనే జర్, సురేష్, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారులు డాక్టర్ సౌందర్యలత, డాక్టర్ సుష్మ, బస్తీ దవా ఖాన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.






## బస్సు ఆపలేదని.. డ్రైవర్‌పైకి పాము విసిరిన మహిళ

- మొదటి పేజీ తరువాయి

దీంతో బస్సు అద్దం పగిలిపోయింది. అంతటితో ఆగకుండా.. అడ్డుకునేందుకు ప్రయత్నించిన డ్రైవర్ పై ఆమె సంచిలో తెచ్చిన పామును విసిరింది.. దీంతో భయంతో డ్రైవర్, కండక్టర్, బస్సుల్లో ఉన్న ప్రయాణికులంతా పరుగులు పెట్టారు. మద్యం మత్తులో ఉన్న మహిళ వింత చేష్టలకు ప్రయాణికులు , స్థానికులు ఆశ్చర్యపోయారు. బస్సు డ్రైవర్, కండక్టర్ ..

మహిళను పట్టుకొని నల్లకుంట పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. డ్రైవర్ ఫిర్యాదుతో మహిళపై కేసు నమోదు చేశారు నల్లకుంట పోలీసులు.

## ఆర్థిక కష్టాలు.. మెట్రో స్టేషన్ నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలోని యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్ పైనుండి దూకి 50 ఏళ్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సదరు వ్యక్తిని గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన నవీన్‌గా పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యల కారణంగా అతను ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతుడి వద్ద నుంచి సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న వీడియో నెట్టింట ప్రత్యక్షమయ్యింది. అతను పైనుంచి దూకుతున్న సమయంలో చుట్టూ చాలా మంది ఉన్నప్పటికీ, ఎవరూ అతన్ని ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ ఘటన కారణంగా బ్లూ లైన్‌లోని రాజీవ్ చౌక్ మరియు వైశాలి/నోయిడా సిటీ సెంటర్ మధ్య 15 నిమిషాల పాటు మెట్రో సేవలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు.

# అంగన్‌వాడీ కొలువుల జాతర

- త్వరలో 11 వేల పోస్టుల భర్తీ
- నాలుగేళ్లలో ప్రతి ఊరికీ తారురోడ్లు, వాగులపై వంతెనలు
- రెండేళ్లలో ఏడు లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్లు
- మహిళా సంరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** 15 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లే (నర్సరీ) స్కూళ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతి పల్లెకు తారురోడ్లు, వాగులపై వంతెనలు నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పల్లెల్లో ప్రగతి కుంటుపడిందని, నిధుల కొరత తీవ్రంగా ఉందని, వాటిని అధిగమించి ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**మీ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలవుతోంది.. పల్లెల్లో పాలన ఎలా ఉంది..**

మా ప్రభుత్వం ఏర్పడ్డాక.. నాలుగు నెలలు పార్లమెంటు ఎన్నికలకే సరిపోయింది. గత ప్రభుత్వ పాలన సరిగా లేక పంచాయతీల్లో సమస్యలు పేరుకుపోయాయి. ప్రస్తుతం పాలకవర్గాలు లేకపోవడంతో పాలన కుంటుపడకుండా ప్రత్యేక అధికారులను నియమించాం. వారికి అన్ని విధాలా దిశానిర్దేశం చేస్తున్నాం. నిత్యం వీడియో కాన్ఫరెన్స్‌లు, ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఈ నెల అయిదో తేదీ నుంచి 'స్వచ్ఛదనం-పచ్చదనం' కొనసాగుతోంది.

**పంచాయతీల్లో బిల్లుల పెండింగు, నిధుల కొరత మాటేమిటి..**

మా ప్రభుత్వం వచ్చే నాటికి ఆర్థిక వ్యవస్థ అధ్వానంగా ఉంది. అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. గత ప్రభుత్వం ప్రధాన పద్దుల నిధులను పెండింగులో పెట్టింది. మేం ఆ భారం మోస్తున్నాం. దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నాం. మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేస్తున్నాం. బహుళ విధ కార్మికులకు పది నెలల పెండింగు జీతాలు ఇచ్చాం. పంచాయతీల నిర్వహణకు నిధులిచ్చాం. గ్రామీణ రోడ్లు, వంతెనలు సరిగా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. వీటిని ఎలా పరిష్కరిస్తారు..అధ్వాన రోడ్లకు రూ. 900 కోట్లతో మరమ్మతులు చేపట్టాం. కొత్త రోడ్ల కోసం ప్రభుత్వం రూ. 1700 కోట్లు కేటాయించింది. ప్రతి గ్రామానికి తారు రోడ్డు ఉండాలని, మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయాలని సంకల్పించాం. వచ్చే నాలుగేళ్లలో వీటిని పూర్తి చేస్తాం. అవసరమైనచోట వాగులపై వంతెనలు నిర్మిస్తాం. కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కట్టబోతున్నాం. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో.. సగానికి సగం సొంత భవనాలు లేవు. కేంద్రాన్ని నిధులు అడిగాం. వాటినీ దశలవారీగా నిర్మిస్తాం.

# కుత్బుల్లాపూర్ బీజేవైఎం.. కన్వీనర్‌గా ఆకుల విజయ్..

## జిల్లా అధ్యక్షుడు చల్లా ప్రభాకర్,ఆధ్వర్యంలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ..

## జాయింట్ కన్వీనర్‌గా శ్యామ్ కిరణ్ రెడ్డిని నియమించిన చల్లా ప్రభాకర్..

## జిల్లా కన్వీనర్ డా.ఎస్.మల్లారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు జారీ..



కుత్బుల్లాపూర్ బీజేవైఎం నూతన కన్వీనర్ ఆకుల విజయ్..



కుత్బుల్లాపూర్ బీజేవైఎం నూతన జాయింట్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డి..



డా.ఎస్. మల్లారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుంటున్న ఎ.విజయ్, శ్యామ్ కిరణ్ రెడ్డి..

**దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 8:**కుత్బుల్లాపూర్ బీజేవైఎం నూతన కన్వీనర్, జాయింట్ కన్వీనర్‌ల నియామకాలు జిల్లా అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ నేతృత్వంలో నిర్వహించారు..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కన్వీనర్‌గా దుండిగల్ గ్రామనికి చెందిన ఆకుల విజయ్, జాయింట్ కన్వీనర్‌గా శ్యామ్‌కిరణ్ రెడ్డిని నియమించారు.. జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి చేతుల మీదుగా నూతన కన్వీనర్ విజయ్, జాయింట్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డికి నియామక పత్రాలు అందజేశారు.. బాధ్యతలు చేపట్టిన ఇరువురు పార్టీ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.. కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ సమక్షంలోనే నియామకాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పద్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గిరివర్ధన్ రెడ్డి, నరహరి తేజ, విగ్నేష్, అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్, మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకాల సుధా, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఒక్కంతి దయాకర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల మహేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు, బీజేవైఎం నాయకులు జూల సందీప్ ఈశ్వర్ రెడ్డి ఆకుల యశ్వంత్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మీకు తెలుసా : శ్రావణమాసంలో ఏ రోజు.. ఏ నగలు పెట్టుకోవాలో.. ఈ లిస్ట్ మీ కోసమే..!

ఈ రోజుల్లో చాలా మందికి ఏడు వారాల నగల గురించి తెలియదు. సినిమాల్లో చూడటం, పెద్దల మాటల్లో వినడమే. ఏడు వారాల నగలంటే ఏంటి? ఏ రోజు ఏ నగ వేసుకోవాలో తెలుసుకోండి. . ఏడువారాల నగలను ఒక్కోటి ఒక్కోరోజు వారం పాటు అందంగా అలంకరించుకునేవాళ్లు పూర్వం... కాని ఈ మోడ్రన్ యుగంలో అవన్నీ ట్రంకు పెట్టెలకే పరిమితం అయ్యాయి. కానీ శ్రావణమాసంలో మాత్రం వీటి సందడి కాస్త కనిపిస్తుంది. ఈ నెలంతా శుభకార్యాలు, పూజలే ఉండటంతో ఏడువారాల నగలను ఇష్టంగా వేసుకుంటున్నారు కొందరు.

**ఆదివారం:** సూర్యుని అనుగ్రహం కోసం ...కెంపులతో తయారుచేసిన కమ్మలు, హారాలు, గాజులు

**సోమవారం:** చంద్రుని అనుగ్రహం కోసం .. ముత్యాలహారం, ముత్యాల గాజులు


**మంగళవారం:** కుజుని అనుగ్రహం పొందాలంటే ... పచ్చల పతకాలు.. పచ్చ రత్నంతో తయారు చేసిన కమ్మలు, గాజులు

**బుధవారం:** బుధుని అనుగ్రహం కోసం పచ్చల పతకాలు.. పచ్చ ఉంగరం, కమ్మలు, గాజులు ధరించాలి

**గురువారం:** బృహస్పతి అనుగ్రహం కోసం... పుష్యరాగం... దీనితో తయారు చేసిన కమ్మలు, ఉంగరాలు, గాజులు.. హారంలో పుష్యరాగం ఉండేలా చూసుకోవాలి.

**శుక్రవారం:** శుక్రుని అనుగ్రహం ఉంటే ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఆయన ఆశీస్సులు పొందాలంటే... వజ్రాల హారాలు.. వజ్రంతో తయారు చేసిన ముక్కుపుడక, వజ్రాల గాజులు. అయితే వజ్రం చాలా ఖరీదు ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్?లో అమెరికన్? డైమండ్? లభిస్తుంది.

**శనివారం:** శని ప్రభావం పడకుండా ఉండేందుకు నీలం అనే రత్నాన్ని ధరించాలి. ఉంగరాలు, గాజులు, లేకుండా ఏ నగలోనైనా నీలాన్ని ఉంచి తయారు



చేసుకోవచ్చు.

**డబ్బున్నవాళ్లే కాదు**

నగలంటే ఇష్టపడని స్త్రీలు ఎవరూ ఉండరు. అలాంటి నగల గురించి తెలుసుకోవడం. ధరించడం అందరికీ వచ్చే విషయమే. అయితే ఏడువారాల నగలన్నీబంగారంతోనే తయారవ్వాలని లేదు. వెండి, ఫ్యాన్సీ జువెలరీలో కూడా ఏడువారాల నగలున్నాయి.

**శుభకార్యాల్లో ఎక్కువగా....**

ఇంతకుముందు తరచూ కనిపించిన ఈ నగలు ఇప్పుడు ఎక్కువగా శుభకార్యాలోనే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పెళ్లి వేడుకల్లో బాగా కనిపిస్తున్నాయి. నిండుదనం ఎక్కువగా ఉండటంతో పెళ్ళికూతుడు ఈ నగలతోనే అలంకరించుకుంటుంది.

**సూపర్ హిట్ అయ్యాయి...**

ఏడు వారాల నగలను మోడల్‌గా తీసుకుని చాలా డిజైన్స్‌ను మార్కెట్ లో రిలీజ్ చేశారు డిజైనర్లు. ? దాదాపు ప్రజెంట్ ట్రెండింగ్ ఉన్న నగలన్నీ ఏడు వారాల నగల నుండి వచ్చినవే.. ఓల్డ్ డిజైన్ కే సరికొత్త హంగులు అద్దిన సగలు మార్కెట్ సూపర్? హిట్ అయ్యాయి. ఏడువారాల నగల మోడల్స్?లో వచ్చిన ముత్యాల హారాలు.. పచ్చ హారాలు నీల మణిహారాలు నేటితరం వాళ్లని కూడా ఎట్రాక్ట్? చేస్తున్నాయి.

## నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. దేశ వ్యాప్తంగా నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ప్రపచవ్యాప్తంగా 70 దేశాల్లో 5 వేల తెగలకు చెందిన 38 కోట్ల మంది ఆదివాసీ గిరిజన తెగలు మనుగడ సాగిస్తున్నాయి. నిరక్ష్య రాస్యత, పోషకాహార లోపం తో ఇబ్బంది పడుతున్నారు. ఆదివాసీ లను అభివృద్ధి చేసేందుకు 1982 ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం గా ప్రకటించారు. ఐటీడీఏ లు ఏర్పాటు చేసినా ఉపయోగం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించి వారి అభివృద్ధి కి కృషి చేయాలి.

1982, ఆగస్టు 9న జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది. ఈ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది.

## రాంగ్ రూట్ డ్రైవింగ్ పై అవగాహన

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 8:** ఎనభై శాతం ఆక్సిడెంట్స్ రాంగ్ రూట్ ద్వారా ప్రయాణించే వారి వల్లే జరగడంతో ఇది గమనించిన ట్రాఫిక్ పోలీసులు ఈరోజు టాపిక్ అడిషనల్ కమిషనర్ ఆదేశాల మేరకు సౌత్ వెస్ట్ జోన్ పరిధిలో మూడు గంటల పాటు స్పెషల్ రైడ్స్ నిర్వహించి సుమారు 220 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ వద్ద వీరికి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం చలాన్ కట్టించి ద్విచక్ర వాహనాలను వారికి తిరిగి ఇచ్చేశారు. ప్రజలు రాంగ్ రూట్లో వెళ్లడం సరికాదని రెండు లేదా మూడుసార్లు చలాన్ వేసిన తర్వాత తిరిగి పట్టుపడితే కోర్ట్ ద్వారా వాహనాలను తీసుకోవాల్సి వస్తుందని ప్రజలకు ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు సూచించారు.

### దారిదోపిడి ముఠా అరెస్టు

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 8:** దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను కుల్సుంపుర పోలీసులు మరియు సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల కమాతిపుర రౌడీషీటర్ ఆకాష్ తన సహచరులైన నలుగురు వ్యక్తులతో కలిసి జియాగూడ ఈనెల 4వ తేదీ నాడు 100 ఫీట్ రోడ్డు వద్ద కాపు కాసి డెలివరీ చేయడానికి వెళుతున్న స్విగ్గి బాయ్ ని అడ్డుకొని అతనికి కత్తి చూపించి అతని వద్ద నుండి సెల్ఫోన్ మరియు డబ్బులను కాజేశారు. డెలివరీ బాయ్ అడ్డుకునేందుకు ప్రయత్నించగా అతనిపై కత్తితో దాడికి పాల్పడ్డారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసును చాలెంజ్ గా తీసుకొని 5 మంది నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 12 సెల్ ఫోన్లతో పాటు ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం కోర్టు ముందు హాజరు పరిచారు.

# హరీష్ రావు ను కలిసిన జీవో 33 బాధిత విద్యార్ధుల పేరెంట్స్

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 8:** ఎంబిబిఎస్, బిడిఎస్ ప్రవేశాలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జో.వో 33 బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ మంత్రి హరీష్ రావును కలిసారు. ప్రభుత్వ అనాలోచితంగా తెచ్చిన జీవో వల్ల తమ పిల్లలు వైద్య విద్య చదివే అవకాశాలు కొల్పోతున్నట్లు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేసారు. నాలుగేళ్ల నిబంధన వల్ల తెలంగాణలో పుట్టిన పిల్లలు తెలంగాణలో నాన్ లోకల్ కావడం బాధగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల స్వరా ష్ట్రంలో తెలంగాణ బిడ్డలు ఎంబీబీఎస్, బిడీఎస్ చదివే అవకాశం కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. న్యాయం జరిగేలా చూడాలని, ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని హరీష్ రావును కోరారు. తెలంగాణ విద్యార్థులకు తీవ్ర నష్టం చేసే జి.వో 33 పై పోరాటం చేస్తామని మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా న్యాయ పోరాటానికి సైతం వెనకాడబోమని స్పష్టం చేసారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందవద్దని, ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మన పిల్లలకు అడ్మిషన్ల కోసం స్థానికతను నిర్ధారించుకోడానికి కొత్త సమగ్ర విధానం రూపొందించాలన్నారు. చీఫ్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులతో ఒక హై లెవెల్ కమిటీ వేసి తెలంగాణ విద్యార్థులకు అడ్మిషన్స్ విషయం లో అన్యాయం జరగకుండా చూడాలని మరొకసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# 17 టన్నుల పీడీఎఫ్ బియ్యం పట్టివేత

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 8:** ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. భారీ మొత్తంలో బియ్యాన్ని నగరం నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న క్రమంలో గుండ్లపోచంపల్లి 3 మున్సిపాలిటీ కండ్లకయ సమీపంలో పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... నగరంలోని ఎల్బీనగర్లో 17 టన్నుల రేషన్ బియ్యాన్ని ఫయాజ్ అనే వ్యక్తి లారీ(కేప33 8077)లో లోడ్ చేయించారు. డ్రైవర్ రాజశేఖర్ (42)ను బియ్యాన్ని మేడ్చల్ మీదుగా మహారాష్ట్రకు తరలించేందుకు పురమాయించాడు. పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఔటర్ రింగు రోడ్డుకు సమీపంలో కండ్లకోయ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో లారీ ప్రజా పంపిణీ బియ్యాన్ని తరలిస్తున్నట్టు గుర్తించారు. డ్రైవర్ రాజశేఖర్ను అదుపులోకి విచారించగా బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నట్టు తేలింది. ఫయాజు మహారాష్ట్రకు బియ్యాన్ని తరలిస్తుండగా అక్కడ రత్నాకర్ అనే వ్యక్తిని కొనుగోలు చేస్తున్నారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకొని, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పోలీస్టేషన్కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# నిజాం కాలేజీలో చీకట్లో కొనసాగుతున్న నిరసన

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 8:** నిజాం కాలేజీలో డిగ్రీ విద్యార్థిని లకు 100 శాతం హాస్టల్ కేటాయించాలని గత ఐదు రోజుల నుండి నిరసన కార్యక్రమం కొనసాగుతోంది. చీకటైనా కూడా విద్యార్థులు నిరసన విరమించకుంగా కాలేజీలో బైటాయించారు. కాలేజీ ప్రిన్సిపాల్ తమ ప్రతిపాదనను పట్టించుకోకుండా డిగ్రీ విద్యార్థిని లకు 50% , పీజీ విద్యార్థిని లకు 50% కేటాయిస్తామని సర్కులర్ విడుదల చేయడాన్ని వ్యతిరేకించారు. పీజీ లకు ఉస్మానియా యూనివర్సిటీ లో హాస్టల్ సౌకర్యం ఉందంటున్న డిగ్రీ విద్యార్థులు, తమ హాస్టల్ తమకే 100% విద్యార్థులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# 31వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి

## తొొమ్మిది మంది అరెస్టు

**అల్వాల్, పెన్ పవర్ ఆగస్టు 8:** అల్వాల్ లో వ్యభిచారం ముఠాలు చెలరేగిపోతున్నాయి. బయట మసాజ్ సెంటర్ బోర్డు పెట్టి లోపల వ్యభిచారానికి పాల్పడుతున్నారు నిర్వాహకులు. అల్వాల్ హిల్స్లో ఓ మసాజ్ సెంటర్ పై ఎస్ ఓ టి పోలీసులు దాడులు చేసారు. ??వెల్నెస్ స్పా సెంటర్లో వ్యభిచార నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు ఎస్ఓటి పోలీసులు దాడి చేసారు. ఈ దాడుల్లో వ్యభిచార కేంద్రాన్ని నడుపుతున్న 3 ఆర్గనైజర్లు, మొత్తం తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం,

ఇమ్రాన్, సాయి, కిషన్, ముగ్గురు ఆర్గనైజర్లు వీరితోపాటు ఇద్దరు మహిళలు ముగ్గురు విటులు 2000 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

**తాండూర్, పెన్ పవర్ ఆగస్టు 8:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకొని క్రమ శిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచే దూరంగా ఉండాలని తెలిపారు.నేటి యువత రేపటి భావి భారత పౌరులని, డ్రగ్స్కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని, దీని వల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు. ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.యువత డ్రగ్స్తో పాటు గుట్కా, గంజాయి, మాదకద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. తల్లిదండ్రు లు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని , వా టిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తించుకొని యువత మెలగాలన్నారు.



# ఐదుగురు సీనియర్ ఐపీఎస్ లకు ప్రమోషన్లు

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 8:** తెలంగాణ పోలీస్ శాఖలో సీనియర్ అధికారులు పదోన్నతు లు పొందారు. ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధి కారులకు డీజీపీ, డీజీ హోదా లభించింది. అదన పు డీజీలుగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారులు శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా, శిఖా గోయల్, అభి లాష బిష్త్ లకు డీజీపీలుగా, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వం డీజీగా పదోన్నతి కల్పించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితో పాటు సీ ఐడీ చీఫ్ శిఖా గోయల్, జైళ్ల శాఖ చీఫ్ సౌమ్య మి శ్రా, తెలంగాణ పోలీస్ అకాడమి డైరెక్టర్ అబి. లాష బిస్త్ అవే స్థానాల్లో కొనసాగుతారని ఆదేశాల్లో సీఎస్ పేర్కొన్నారు

# ప్రజల సహకారం లేనిదే విద్యుత్ ప్రమాదాలు నివారించలేము....

- విద్యుత్తును భూతంలా చూడాలి, జాగ్రత్తలు వహించాలి...
- విద్యుత్ అంతరాయాలను పూర్తిగా నివారించాలి....
- సేవల పై వినియోగదారుని సంతృప్తికరస్థాయిని పెంచాలి
- విద్యుత్ శాఖ ఎస్ఈ రమణ



**బద్వేలు, పెన్ పవర్ ఆగస్టు 08:** ఉమ్మడి వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ గోపవరం మండలంలోని 33/11 కె.వి గానుగపెంట సబ్స్టేషన్, గానుగపెంట తదితర ప్రాంతాలలోని ట్రాన్స్ఫార్మర్లను, లైన్లను క్షేత్రస్థాయిలో స్వయంగా తిరిగి పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారుబద్వేల్, గోపవరం, అట్లూరు, బ్రహ్మం గారి మఠం మండలాల అధికారులు సిబ్బందితో బద్వేల్ లోని కరెంట్ ఆఫీసులో సమావేశం నిర్వహించారులూజు లైన్లను, తక్కువ ఎత్తులో ఉన్న లైన?లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయి, అప్రమత్తతతో ప్రమాదాలు నివారించాలని తెలియజేశారు.ఎత్తయిన లోడుతో వెళ్లేటువంటి వాహనాలు పైన ఉన్న లైన్లను గమనించి ముందుకు వెళ్లాలని సూచించారు.విద్యుత్ పనులు చేసేటప్పుడు విధిగా సిబ్బంది భద్రత నియమాలు పాటించాలని హెచ్చరించారు. పాటించని వారిపై తగు చర్యలు తప్పవు. రైతుల విద్యుత్ సమస్యలైన ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం వంటి తదితర పనులు పై వెంటనే స్పందించండి.అంతరాయాలు అధికంగా ఉన్నాయి. లైన?ల లో తిరిగి సమస?యలను గుర?తించి ముందస?తు మరమ?మత?తులు చేసి అంతరాయలను అరికట?టి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు....లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైనన్ని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకోండి... ఎక్కడైనా పగటిపూట వీధిలైట్లు వెలుగుతున్నాయని నా దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు.వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించి సంస్థపై వారి సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి విద్యుత్ సేవలు అందించాలని ఆదేశించారు...వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచటలో భాగంగా విద్యుత్ స్తంభాలను తాకకుండా, తెగిపడిన విద్యుత్ వైర?లను తాకకుండా మరమ్మత్తులు విద్యుత్ శాఖ సిబ్బందితో చేయించుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించుటకు వార్తాపత్రికల ద్వారా, లోకల్ టీవీల ద్వారా ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని తెలియచేసారు...

## "స్వచ్ఛదనం- పచ్చదనం" కార్యక్రమంలో పాల్గొన్న పోచారం

**కామారెడ్డి,పెన్ పవర్ ఆగస్టు 08:** బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో గురువారం నిర్వహించిన "స్వచ్ఛదనం–పచ్చదనం" కార్యక్రమంలో మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు అంజిరెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో న్యాయవాదుల ఆందోళన

రాచకొండ, పెన్ పవర్ ఆగస్టు 08: ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. గత మూడు రోజుల క్రితం జనగాం లో న్యాయవాదుల దంపతులపై పోలీసుల దాడికి నిరసనగా ధర్నా చేపట్టారు. సదర్ పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎల్బీనగర్ ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించడం తో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేసే ప్రయత్నం చేసారు.

## టాటా ఏస్ వాహనం లో మంటలు

**వికారాబాద్, పెన్ పవర్ ఆగస్టు 08:** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని టీచర్స్ కాలనీ సమీపంలో ఓ టాటా ఏస్ వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.కదులుతున్న వాహనంలో పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై కిందకు దిగడంతో పెను ప్రమాదం తప్పింది.ఓవర్ హీట్,షార్ట్ సర్క్యూట్ తో ఇంజన్ లో మంటలు చెలరేగడంతో టాటా ఏసీ వాహనం పూర్తిగా దగ్ధమైంది.స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసిన సమయానికి ఫైర్ ఇంజన్ రాకపోవడంతో...స్థానికులే ఇళ్ళల్లోంచి బకెట్లలో నీళ్ళు తెచ్చి మంటలార్పారు.నలభై నిమిషాల తర్వాత ఫైర్ ఇంజన్ రావడంతో స్థానికులు ఫైర్ సిబ్బందితో స్థానికుల వాగ్వాదానికి దిగారు. కూత వేటు దూరంలో ఉన్న ఫైర్ స్టేషన్ నుండి రావడానికి ఇంత సమయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 101 పని చేయదు...అయితే ఇప్పుడు మీరేం చేస్తారు అంటూ ఫైర్ అధికారి స్థానికులను ఎదురు ప్రశ్నించాడు.అప్పటికే మంటలు ఆరిన వాహనంపై ఫైర్ సిబ్బంది నీళ్ళు చల్లే ప్రయత్నం చేయగా ఫైర్ ఇంజన్ కూడా మొరాయించింది. టోల్ ఫ్రీ నంబర్ పని చేయదు...మీ ఫైర్ ఇంజన్ పనిచేయదు అంటూ స్థానికులు ఫైర్ సిబ్బంది వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెద్దాపూర్ లో టెన్షన్ వాతావరణం

**సంగారెడ్డి, పెన్ పవర్ ఆగస్టు 08:**పెద్దాపూర్ లో ఉద్రిక్తత నెలకొంది. గురువారం నాడు అధికారులు రీజనల్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ సర్వే చేయనున్ననేపథ్యంలో రైతులు అడ్డుకుంటారన్న సమాచారంతో పోలీసులను భారీగా మోహరించారు. జిల్లా కేంద్రం నుంచి అదనపు బలగాలను తెప్పించారు. సర్వేను అడ్డుకుంటామని రైతులు ముందే హెచ్చరించారు. రెండ్రోజుల క్రితం ఆర్ఆర్ఆర్ కోసం ప్రజాభిప్రాయ సేకరణలోను భూములు ఇవ్వబోమని రైతులు ఆందోళన చేసారు.

## రేవంత్ సారూ కాపాడండి... నిర్మల్ వాసి ఆవేదన

**నిర్మల్, పెన్ పవర్ ఆగస్టు 08:**నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ పది నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా ఇంట్లో పని కోసమని కువైట్ వెళ్లాడు. కానీ కువైట్ చేరుకున్నాక తనను మోసం చేసినట్లు తెలిసిందన్నాడు. ప్రస్తుతం ఎడారిలో ఒంటెల కాపరిగా పని చేస్తున్నానని, తనను కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను స్వదేశానికి తీసుకువెళ్లండని సీఎం రేవంత్ రెడ్డికి మొరపెట్టుకున్నాడు.

## జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, పెన్ పవర్ ఆగష్టు 08:**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిని పరిశీలించారు. మెడిసిన్ స్టాక్ రూమ్ లో డయాలసిస్ సెంటర్ ని, తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ( టీ హబ్) ను, మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉన్నారు

## ఐదుగురు దొంగల ముఠా సభ్యులు అరెస్టు

**నల్గొండ, పెన్ పవర్ ఆగష్టు 08:** ఐదుగురు సభ్యులు గల దొంగల ముఠాను వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ ముఠా కొంతకాలంగా జిల్లాలో ట్రాన్స్ ఫార్మర్ లను డ్యామేజ్ చేసి అందులోని కాపర్ వైర్ , ఆయిల్ చోరీలకు పాల్పడుతుంది. పట్టుబడ్డ నిందితుల నుంచి రూ 9 లక్షల నగదు, ఓ కారు, నాలుగు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.

## సుంకిశాల అవసరం లేని ప్రాజెక్టు

**నల్లగొండ, పెన్ పవర్ ఆగష్టు 08:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి" (చిట్ చాట్) హాట్ కామెంట్స్ చేసారు. నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టు నిర్మాణ నిర్లక్ష్యానికి గత ప్రభుత్వమే కారణం. గత ప్రభుత్వం కాళేశ్వరంపై చూపిన శ్రద్ధ.. కృష్ణా బేసిన్ పై చూపలేదు. మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు మంచి పరిణామం. సుంకిశాల అవసరం లేని సాగునీటి పథకం. సుంకిశాల పథకాన్ని నేను ఆనాడే వ్యతిరేకించా. ఆనాడు సుంకిశాల కోసం పెట్టిన ఖర్చు ఎస్ఎల్బీసీ పెట్టి ఉంటే పూర్తి అయ్యేది.

## అంబులెన్స్ చోరీ




**సిద్దిపేట, పెన్ పవర్ ఆగష్టు 08:** సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిలిపిన ఓ ప్రైవేట్ అంబులెన్స్ ను చోరీ చేసుకొని రాజీవ్ రహదారి దుద్దెడ టోల్గేట్ సమీపంలో అంబులెన్స్ ప్రమాదానికి గురైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో అంబులెన్స్ వాహనం పూర్తిగా నుజ్జు నుజ్జు కావడం జరిగింది. సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి తన అక్క వద్దకు వెళ్లడానికి అంబులెన్స్ ను దొంగతనం చేసినట్లు తెలిపారు.

## సాగర్ కు భారీ వరద పోటు

**నల్గొండ, పెన్ పవర్ ఆగష్టు 08:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి భారీగా వరద పోటు పెరిగింది. దాంతో అధికారులు 26 క్రస్ట్ గేట్లను ఓపెన్ చేసారు. 2,23,256 క్యూసెక్కుల నీరు విడుదల చేసారు. ఇన్ ఫ్లో 2,53,534 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో 2,69,562 క్యూసెక్కులు. ప్రాజెక్టు నీటిమట్టం: 585.30 / 590. -డ్యామ్ నీటి సామర్థ్యం: 298.3005 / 312 టిఎంసీలు. మెయిన్ పవర్ హౌస్ లో విద్యుత్తు ఉత్పత్తి కొనసాగుతోంది. కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల చేసారు.

# తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు

## ర్యాగింగ్ చేయడం నేరం చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు..

## పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ

**సిద్దిపేట, పెన్ పవర్ ఆగష్టు 08:**పోలీస్ కమిషనర్ బి. అనురాధ మాట్లాడుతూ. తోటి విద్యార్థిని విద్యార్థులను మరియు జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాగింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దాని జోలికి ఎవ్వరూ వెళ్ళవద్దని ఇది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్షణం కాదు అని తెలిపినారు. ర్యాగింగ్ చేయడం నేరమని, విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు, వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు మొదట తాము చదువుకోవడానికి కళాశాలలకు వస్తున్నామని మరియు తల్లిదండ్రులు చదివించడానికి పడుతున్న కష్టాన్ని కూడా గుర్తుంచుకోవాలన్నారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికీ, ఫ్రెషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి, విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలని అన్నారు.

ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడి కను గమనించాలని తెలిపినారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు, పిల్లలు తల్లిదండ్రులు మంచి పేరుప్రతిష్టలను తేవాలి అని కోరారు. ర్యాగింగ్ చట్టప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. ర్యాగింగ్ చట్టప్రకారం రెండు విధాలుగా అమలు చేయవచ్చని మొదట కాలేజీ యాజమాన్యం కాలేజీ నుండి సస్పెండ్ మరియు రిమూవ్ చేసే అధికారం ప్రిన్సిపల్ గారికి ఉంటుందని తెలిపారు. రెండవది ర్యాగింగ్ చేసిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, వ్యక్తిని అవమానపరచుట, భయపెట్ట, భయం కలిగేటట్లు చేయుట వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించిన. కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని తెలిపారు. తెలిసీ తెలియని వయస్సులో సిగరెట్, గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. మీరు ఎంచుకున్న గోల్ ను దృష్టిలో ఉంచుకొని చదువుతూ ముందుకు వెళ్లాలని ఎన్ని కష్టాలు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇష్టపడి చదువుతూ మీరు ఏర్పరుచుకున్న గోల్ సాధించాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మహానుభావులైన గొప్ప గొప్ప వ్యక్తుల బయోగ్రఫీ పుస్తకాలు చదవాలని వాటి ద్వారా సమాజం గురించి జీవితం గురించి మనం ఏర్పరుచుకున్న గోల్ గురించి ఒక అవగాహన వస్తుందని సూచించారు.

## పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నికల్, ఐటిఐ, పీజీ కళాశాలలను ఏర్పాటు చేయాలి

**పత్తికొండ, పెన్ పవర్ ఆగష్టు 08:**పత్తికొండలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కేఈ శ్యాం బాబుకు వినతి పత్రం సమర్పించిన విద్యార్థి నాయకులు. ఈ సందర్భంగా ఏబీవీపీ బాగ్ కన్వీనర్ అశోక్ మాట్లాడుతూ బాగా వెనుకబడిన ప్రాంతమైన మన పత్తికొండలో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ మరియు ఐటిఐ, పీజీ కళాశాలలను ఏర్పాటు చేస్తే మన ప్రాంతం చుట్టూ పక్కల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని,ప్రస్తుత కాలంలో అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడానికి ప్రధానంగా సాంకేతిక విద్య మొదటి స్థానంలో ఉందని, గతంలో మన పత్తికొండ లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నుంచి కూడా ప్రపోజల్ వచ్చినదని కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రపోజల్ నిలిచిపోయింది. వెనుకబడిన పత్తికొండ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, బావి తరాల విద్యార్థుల కోసం పత్తికొండ శాసనసభ్యులు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసిన ఏబీవీపీ మాజీ రాష్ట్ర నాయకులు, విద్యార్థి పరిషత్ ఫుల్ టైమర్, ప్రస్తుత పత్తికొండ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, ఏబీవీపీ మాజీ జిల్లా కో కన్వీనర్, బీజేవైఎం జిల్లా నాయకులు కరణం నరేష్, స్థానిక ఏబీవీపీనాయకులు, కార్తీక్,వినోద్,రాజశేఖర్,వీరేష్,రవి, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మాయిపల్లి నుండి తాడిపత్రికి బస్సు సర్వీస్ ను ప్రారంభించిన ఐ. వి. పక్కిరా రెడ్డి...

**కొలిమిగుండ్ల,పెన్ పవర్ ఆగష్టు 08:** కొలిమిగుండ్ల మండలంలోని ఉమ్మాయి పల్లి, గ్రామం నుండి తాడిపత్రి పట్టణానికి నూతనంగా బస్సు సర్వీసును టిడిపి సీనియర్ నాయకుడు ఐ వి. పక్కిరా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, విద్యార్థులతో కలిసి గురువారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఉమ్మాయిపల్లి వాయ అబ్దుల్లాపురం, కోరుమాను పల్లె, ఊరు చింతల సజ్జలదిన్నె మీదుగా తాడిపత్రి పట్టణానికి బస్సు చేరుకుంటుందని టిడిపి సీనియర్ నాయకుడు ఐ వి. పక్కీరారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు పులి ప్రకాష్ రెడ్డి, టిడిపి నాయకులు, ఇటిక్యాల బాలిరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, మారం పుల్లారెడ్డి, అంకిరెడ్డిపల్లె రవి ప్రకాశ్ రెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, కామినీ భాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి,ఉలువల నరసింహులు, కలవటాల నాయుడు, నంద్యాల ప్రసాద్, రామ్మోహన్ నాయక్, నరసింహారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు గ్రామ ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంచి విద్య, ఆహారం అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్ ఆగస్టు 08:** విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన ఆహారం అందించాలి, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురుకుల పాఠశాలలలో మౌలిక వసతులు కల్పనపై కెజిబివి, ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమిక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయపు సమావేశ మందిరంలో కేజిబివి, ఎస్సి, బిసి జిల్లా అధికారులు, గిరిజన, గురుకుల, మహాత్మా జ్యోతి భా పూలే, మోడల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమిక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్
విద్యార్థుల సంఖ్య ,గైర్హాజరు శాతం, మౌలిక సౌకర్యాలు కల్పన, సిబ్బంది వివరాలు, మెనూ ప్రకారం భోజనం అందచేయుట తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని గురుకుల, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఆదేశించారు.
ఎస్సి 11, బిసి 7, కెజిబివిలు 11, మోడల్ పాఠశాలలు 5, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల 1, గిరిజన సంక్షేమ 23, మైనార్టీ 9 నిర్వహించబడుతున్నాయని వాటిలో 8795 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నట్లు తెలిపారు. అన్ని సంక్షేమ
వసతి గృహాలల్లో
విద్యుత్ సరఫరా, తరగతి గదుల సంఖ్య, ఆర్.ఓ ప్లాంట్, సోలార్ వాటర్ హీటర్లు ప్రహరీలు, మౌలిక వసతులు, భవనాలు, మంచి నీటి బోర్లు, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్, మురుగునీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు
వంటి సమస్యల పరిష్కారానికి ప్రతి ప్రతిపాదనలు ఇవ్వాలని, అట్టి ప్రతిపాదనలు ఆధారంగా ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి అంచనా నివేదికలు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వసతి గృహాలకు సరఫరా చేయు నిత్యావసర సరుకుల్లో నాణ్యత ఉండాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించు విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. వంట చేయు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆహారాలను తనిఖీ చేయాలని ఎవరైనా విద్యార్థులు జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటే సంబంధిత వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ, మైనారిటీ శాఖ అధికారి శైలజ, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల క్షేత్రస్థాయి సందర్శన..!

## వానా కాలం వరి లో పురుగులు నివారణ -సస్య రక్షణ చర్యలు..........

## వరి సాగు లో నారుమడి నుంచే జాగ్రతలు పాటించాలి.......

## జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి

**కమాన్ పూర్, పెన్ పవర్ ఆగస్టు 08:**కమాన్ పూర్ మండలం రొంపికుంట,నాగారం గ్రామ శివారులో నేడు వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ అధికారి దోమ అది రెడ్డి వ్యవసాయ పంట పొలాలను పరిశీలించటం జరిగినది.ప్రస్తుతం వరి, పత్తి పంట లో ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం వరి లో కాండం తొలుచు పురుగు (మోగి పురుగు) విస్తృతంగా గమనించడం జరిగింది. వరి సాగయ్యే అన్నిప్రాంతాల్లోను మొగి పురుగుల దాడి సర్వసాధారణంగా మారిపోయింది.నకాలం వరిసాగులో అధికంగా మొగి పురుగుల తాకిడి ఉండి ,వరి నారుమడి దశ నుంచి పైరు కంకివేసే దశ వరకు ఏ సమయంలో అయినా ఆశించి నష్టం కలుగజేస్తుంది.ఇవి ఆశించినట్లయితే పిలకలు ఎండిపోతాయి. వీటని చేతితో లాగితే తేలిగ్గా ఊడివస్తాయి. కాండాన్ని చీల్చిచూసినప్పుడు లోపల పురుగును గమనించవచ్చు. ఈ పురుగు 40 రోజులపాటు పైరుకు నష్టం కలిగిస్తుంది.ఇవి ఆశిస్తే 10 నుండి 30 శాతం దిగుబడికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది ,దీని నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు వివరంచారు.



ఇందుకోసం నారుమడి దశనుంచే సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.దాని నివారణకు కార్బో పురాన్ 3జి గులికలు ఎకరాకు 8-10 కిలోలు,లేదా క్లోరంధ్రి నీప్రోల్ 0.3%గులికలు 4 కిలోలు ఎకరాకు లేదా.ఫ్లుపిరిమిన్ 2% గులికలు 3కిలోలు ఎకరాకు వేసుకోవాలిని అని రైతులకు సూచించారు.మరియు ప్రస్తతం పత్తి పంట లో రసం పీల్చు పురుగు( పచ్చ దోమ ,పెనుబంక)నివారణకై ధయోమిధాక్సం 0.2 జి ఆర్ లేదా డైపెంత్యురన్ 0.25 జి ఆర్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.దీంతో పాటుగా వేప నూనె 1500 పి పి ఎం లీటర్ నీటికి 5 ఎం ఎల్ తప్పని సరిగా పిచకరి చేసుకోవాలి అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రైతులు, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారి అజ్మీర సురేష్ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## బద్వేలు బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా సుజాత

**బద్వేలు, పెన్ పవర్ ఆగస్టు 08:** బద్వేల్ మున్సిపాలిటీ గర్ల్స్ హై స్కూల్ కమిటీ ఎన్నికల్లో... " తుడిమేళ్ల సుజాత "చైర్మన్ గాను " దూల్ల చిట్టీ " వైస్ చైర్మన్ గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... ఈ కార్యక్రమం లో సింగసాని విజయ్ కుమార్కొం కుల రామకృష్ణ సింగసాని గురురాజా డిమేళ్ల వెంకట సుబ్బయ్య నానాభాల వెంకటేశ్వర్లు ఆవుల కిషోర్ బాబు సన్నిబాయినసుబ్బారాయుడు ( గుజరాత్ యాదవ్ ) తెలుగు యువత నాయకులు కొంకుల రవి. ప్రశాంత్. తుడిమేళ్ల సుదర్శన్. అలంఘీర్. మంచా పెద్దయ్య. పాల్గొన్నారు..

## ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం..!

**కొద్ది రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తాం..**



**అదిలాబాద్, పెన్ పవర్ ఆగస్టు 08:** ప్రజలకు ఇచ్చిన మాట మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రి సభలో మాట్లాడుతూ నాలుగైదు నెలల్లోనే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు మొదలుపెడతాం. ఐటీడీఏలను బలోపేతం చేసేందుకు రూ.17 వేల కోట్లు కేటాయించాం. ఎస్సీ కార్పొరేషన్ కోసం రూ.35 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామని అన్నారు. .

## హైదరాబాద్ లో ఛార్లెస్ స్క్వాబ్

### కొత్తగా టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్

### డల్లాస్లో సీఎంతో కంపెనీ ప్రతినిధుల చర్చలు

**హైదరాబాద్ , పెన్ పవర్ ఆగస్టు 08:** ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.హైదరాబాద్లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

# రాజ్యసభకు వినేశ్ ఫోగాట్.. నామినేట్ చేయాలన్న మాజీ సీఎం

హైదరాబాద్ పెన్ పవర్:పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హత వేటు పడి తీవ్ర నిరాశలో ఉన్న భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌ను రాజ్యసభకు నామినేట్ చేయాలని హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు భూపీందర్ సింగ్ హుడా అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి సంఖ్యాబలం ఉంటే, ఆమె పేరును ప్రతిపాదించేదని ఆయన అన్నారు. ఢిల్లీలో విలేఖరులతో మాట్లాడిన ఆయన.. "త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. మాకు సరైన మెజారిటీ లేదు, లేకపోతే నేను ఆమెను నామినేట్ చేసేవాడిని. ఆమె మనందరినీ గర్వపడేలా చేసింది.." అని వ్యాఖ్యానించారు.లోక్‌సభ ఎంపీ అయిన ఆయన కుమారుడు దీపేందర్ హుడా సైతం అదే విషయాన్ని ప్రస్తావించారు. ఆయన దిగువ సభకు ఎన్నికైన తర్వాత హర్యానా నుంచి రాజ్యసభకు ఒక స్థానం ఖాళీగా ఉందని చెప్పారు. ఆ స్థానానికి వినేశ్ ఫోగాట్‌ను నామినేట్ చేయాలని సూచించారు.

"ఆమె ఓడిపోలేదు, గెలిచింది. ప్రజల హృదయాలను గెలుచుకుంది. యువతకు స్ఫూర్తిగా నిలిచింది.." అని దీపేందర్ హుడా అన్నారు.

**పొలిటికల్ స్టంట్**

అయితే, కాంగ్రెస్ నేతల ప్రకటనలను వినేశ్ ఫోగాట్ మామ మహవీర్ ఫోగాట్ "పొలిటికల్ స్టంట్"గా అభివర్ణించారు. గతంలో హర్యానాలో హుడా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తన కుమార్తె, రెజ్లర్ గీతా ఫోగాట్‌ను ఎందుకు రాజ్యసభకు పంపలేదని ఆయన కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు.

## కర్ణాటక ఫారెస్ట్ మంత్రికి పవన్ రిక్వెస్ట్?

:హైదరాబాద్ పెన్ పవర్:చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల బీభత్సం సృష్టించి, ఆస్తి, ప్రాణ నష్టం చేస్తున్న క్రమంలో ఏనుగుల మందలను తరిమేందుకు, కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను పంపించాలని కర్ణాటక రాష్ట్ర ఫారెస్ట్?మినిస్టర్?ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు పవన్ బెంగళూరు వెళ్లారు. కర్ణాటక ఫారెస్ట్? శాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలోను, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు ఊళ్ళ మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయని, ప్రాణ హాని కలిగిస్తున్నాయని, ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమని బి. ఖండ్రేకు తెలిపారు. ఈ కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని, కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనిపై కర్ణాటక అటవీ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## మంచిర్యాలలో కియా షోరూం.. ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ కార్ల కంపెనీ కియా మంచిర్యాల జిల్లా కేంద్రంలో కియా షోరూం ను అందుబాటులోకి తెచ్చింది. గురువారం ఆగస్టు 08,2024న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈ షోరూంను ప్రారంభించారు. షోరూం యాజమాన్యంతో కలిసి ప్రారంభోత్సవ పూజలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వాసులకు సౌకర్యంగా జిల్లా కేంద్రంలో కియా షోరూం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉదన్నారు వివేక్ వెంకటస్వామి. జిల్లా కార్ల కొనుకోలు కోసం హైదరాబాద్ కు వెళ్లకుండా కియా కంపెనీకి చెందిన వివిధ రకాల మోడళ్లు మంచిర్యాలలో అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. మంచిర్యాలకు ఇంత పెద్ద కార్ల షోరూం రావడం అభినందనీయం అన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# బయటపడుతున్న బీఆర్ఎస్ వైఫల్యాలు

హుస్నాబాద్, పెన్ పవర్ ఆగస్టు 08: ములకనురు లో రైతు అవగాహన సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బాగుండద్దు తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం ఏమైనా చేస్తే బిఆరెస్ నేతలకు కళ్ళ మంట లాగ కనిపిస్తుంది. ముఖ్యమంత్రి స్వయంగా వ్యక్తిగత పర్యటన కాదు..అధికారిక పర్యటన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తో పాటు ఫైనాన్స్ సెక్రటరీ, ఐటీ పరిశ్రమలకు సంబంధించిన అధికారులతో పాటుగా అమెరికా వెళ్లి డెలిగేషన్స్ నీ కలుస్తున్నారు.




రాష్ట్రం ఎక్కడ బాగుపడుతుందో అని కల్ల మంటతో అనేకమైన ఆరోపణలు చేస్తున్నారు.

మేము సవాలు చేస్తున్నాం. 10 సంవత్సరాలుగా ఫాం హౌస్ నుండి కనీసం సెక్రటేరియట్ కి రాని ముఖ్యమంత్రి 10 ఏళ్లు ఉంటే ఈరోజు దేశ ఎల్లలు దాటి తెలంగాణ ప్రజల బాగు కోసం ప్రజా పాలన పేరు మీద బాగు చేయాలని ఆలోచనతో ఉన్న ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి విమర్శిస్తున్న తీరును ప్రజలు ఆలోచన చేయాలి. ప్రభుత్వ పర్యటనలో తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించి అనేక అంశాలు ముందడుగు పడుతుంటే కుటుంబపరమైన అంశాలు ప్రస్తావిస్తూ దానిని చులకన చేసే ప్రయత్నం చేస్తున్నారు. కేటీఆర్ అనేక సందర్భాల్లో విదేశీ పర్యటనలు చేశారు. గత ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఏనాడూ నిధులు తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి ఆరోపణలు చేస్తున్నారు. మంచిది కాదు

బిఆర్ఎస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. నమస్తే తెలంగాణ పేపర్ లో నిలువునా విరిగిపడ్డ సుంకి శాల కోడ కూలీ తృటిలో తప్పిన పెను ప్రమాదం అంటున్నారు. ఈ పని జరిగింది బిఆర్ఎస్ హయంలో,


దీనికి సంబంధించిన కారణాలపై విచారణకు ఆదేశిస్తున్నం.

ముఖ్యమంత్రి సూచన మేరకు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా నీళ్ళు హైదరాబాద్ కి తీసుకొచ్చే ప్రక్రియ లో భాగంగా మున్సిపల్, హెచ్ఎం డీఎ, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులను పూర్తిగా విచారణకు ఆదేశిస్తున్నాం. దీనికి కారణం పూర్తిగా దోషి బిఆర్ఎస్, మీరు విచారణకు సిద్ధమా.? ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదు, బిఆరెస్ తప్పులను ప్రజల ముందు చూపెడతాం. మసిపూసి బట్ట కాల్చి మీద పడేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. బిఆర్ ఎస్ వైఫల్యాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. మొన్ననే కాళేశ్వరం కి సంబంధించి లోప భూయిష్ట నిర్ణయాలతో తెలంగాణ ప్రజలకు నష్టం జరిగింది. రైతు వేదికల్లో రైతులు చెబుతున్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతులకు వచ్చిన ప్రయోజనాలు గత 10 ఏళ్లలో రాలేదంటున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరువాత బాగవుతుందనుకున్నం అంత హీనంగా జరిగిందని రైతులే స్వయంగా చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అన్ని రకాలుగా సమస్యలు పరిష్కరిస్తూ ఒకటో తారీఖు జీతాలు ఇస్తూ, రుణమాఫీ చేస్తూ ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రభుత్వం అన్ని రకాల విచారణలు చేయడానికి సిద్ధంగా ఉంది. సుంకీ శాల పై కూడా విచారణకు ఆదేశిస్తున్నం..సమగ్రమైన రిపోర్ట్ తెప్పించుకొని ఆనాడు బిఆరెస్ హయంలో ఎవరైతే బాధ్యులు ఉన్నారో కఠిన చర్యలు తీసుకుంటాం. సాంకేతిక పరమైన నివేదికలతో మీ ముందుకు వస్తామని అన్నారు. ప్రాథమిక రిపోర్ట్ రాగానే తెలంగాణ ప్రజల ముందు ఉంచుతాం. బిఆరెస్ పార్టీ డిఫెన్స్ లో పడి అసెంబ్లీ లో సోషల్ మీడియా లో గిరిజన మహిళా అని చూడకుండా సోషల్ మీడియా లో పోస్ట్ లు చేశారు. అసందర్భమైన ఆరోపణలతో శాసన సభ లో సరైన విధంగా జవాబులు చెప్పలేక. స్పీకర్ గారు దళితుడు అని దొర తనంతో అధ్యక్ష అని పిలువలేక శాసన సభకు రాలేకపోయారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో గ్యారంటీ స్కీమ్స్ అమలు కానీ 200 యూనిట్ల లబ్ది జరగని వారిని,500 గ్యాస్ రాని వారిని కరెక్షన్ చేసుకొమ్మని చెప్తున్నాం. రైతు రుణమాఫీ రాని వారి వివరాలు సేకరిస్తున్నాం. ఒక భీమదేవరపల్లి మండలంలో 21 కోట్లు రైతు రుణమాఫీ వచ్చింది 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తున్నామని అన్నారు.

# శ్రావణ శుక్రవారానికి ఎందుకు ప్రాధాన్యతో తెలుసా...

:హైదరాబాద్ పెన్ పవర్:శ్రావణ మాసం వచ్చిందంటే చాలు.. హైందవు ల ఇంటింటా ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది. పూజలూ, నోములతో… ప్రతి ముత్తయిదువా హడావుడి పడిపోతుంది. అందులోనూ శ్రావణ శుక్రవారాల సంగతి ఇక చెప్పనే అక్కర్లేదు. ఇంతకీ శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారానికి ఎందుకంత ప్రాధాన్యతా అంటే…అసలు శుక్రవారం అంటేనే ప్రేమ, దాంపత్యము, అందం… వంటివాటిని చిహ్నము. ఎందుకంటే ఈ వారానికి అధిపతి అయిన శుక్రుడు ఆయా లక్షణాలను ప్రభావితం చేస్తాడని నమ్మకం. పైగా లక్ష్మీదేవికి సైతం శుక్రవారం ప్రీతికరం. కాబట్టి శుక్రవారం నాడు అమ్మవారిని కొలుచుకుంటే అటు అమ్మవారి అనుగ్రహం, గ్రహాల అనుకూలతా సిద్ధిస్తాయి.

శ్రీమహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణము. చంద్రుడు ఈ నక్షత్రాన సంచరించే మాసం శ్రావణమాసం. విష్ణుమూర్తి, మహాలక్ష్మి ఎంత అన్యోన్యంగా ఉంటారో… ఈ మాసాన అమ్మవారిని కొలుచుకునేవారి దాంపత్యం అంతే



అన్యోన్యంగా సాగుతుందని భక్తుల నమ్మకం. సంపదకి అధిపతి అయిన లక్ష్మీదేవికి చంచలమైనది అని ఒక గుణాన్ని ఆపాదిస్తారు. ఈ మాటలో నిజం లేకపోలేదు. సంపద చేతిలో ఉందికదా అని చులకనగా, అజాగ్రత్తగా ఉంటే… అది ఏదో ఒక రోజున చేజారిపోక తప్పదు. అందుకని సంపద, సౌభాగ్యాల పట్ల ఎరుకనీ… వాటిని తమకు అందించిన దైవం పట్ల కృతజ్ఞతనీ ప్రకటించే రోజులు శ్రావణమాసపు తిథులు. శ్రావణమాసం అమ్మవారికి ఇష్టమైన నెల కాబట్టి, ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ పూజను చేసుకుంటారు. అమ్మవారిని వరాలిచ్చే తల్లిగా భావించి కొలుచుకుంటారు కాబట్టి…. ఆమెను వరలక్ష్మి రూపంలో పూజించుకుంటారు. ఆ రోజున ఏదన్నా ఇబ్బంది వస్తుందనుకునే వారు మొదటి శుక్రవారం నాడే వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకొంటారు. ఈ వ్రతవిధానాన్ని సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడే, పార్వతీదేవికి అందించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. శ్రావణ మాసంలో మగవారంతా పొలంపనులలో తీరిక లేకుండా ఉంటారు. ఆ సమయంలో ఆడవారికి తమకు ఇష్టమైన నోములు, పూజలు చేసుకునేందుకు కావలసిన సావకాశం చిక్కుతుంది. పురుష ప్రధానంగా సాగే హైందవ క్రతువులలో, ఆడవారు పూజలు చేసుకునే అవకాశం బహుశా శ్రావణంలోనే ఎక్కువగా చిక్కుతుంది. ఈ మాసంలో పసుపు రాసుకోవడం..పెసరపప్పుని తినడం.. పూలతో పూజించడం.. పండ్లను, శనగలను పంచిపెట్టడం… వంటి ఆచారాలన్నీ వర్ష రుతువులో వచ్చే రకరకాల అనారోగ్యాలకు విరుగుడుగా పనిచేసేవని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు – పూజలు, వ్రతాలు, పేరంటారు, వాయనాలు… వీటన్నింటి వల్లా సామాజిక బంధాలు మెరుగుపడతాయి.